క్లుప్తంగా

అగ్ని ప్రమాదాలపై అవగాహన



గాంధారి(ఎల్లారెడ్డి) : అగ్ని ప్రమాదాల నివారణపై మంగళవారం పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు అగ్ని మాపక సిబ్బంది తెలిపారు. అగ్నిప్రమాదాలు, బావిలో, చెరువుల్లో ప్రమాదాల నివారణ, ప్రమాదాలు జరిగినప్పుడు తమను తాము ఎలా రక్షించుకోవాలనే దానిపై శిక్షణనిచ్చారు.

టీపీసీసీ చీఫ్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ను అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు మాజీ కో–ఆప్షన్ సభ్యుడు ఇర్షాదొద్దిన్, సింగిల్ విండో చైర్మన్ మర్రి సదాశివరెడ్డిలు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో రక్తదానం



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డిలో బీజేపీ నాయకులు మంగళవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మంత్రి మోదీ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా ఆస్పత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి అనంతరం పండ్లు పంపిణీ చేశారు. నాయకులు బాణాల లక్ష్మారెడ్డి, నర్సింలు, బాలకిషన్, దేవేందర్ తదితరులున్నారు.

బస్టాండ్‌ను వినియోగంలోకి తేవాలి



ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి బస్టాండ్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతు బీఎస్పీ నాయకులు మంగళవారం ఆర్డీవో మన్నె ప్రభాకర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఎల్లారెడ్డి బస్టాండ్ నిర్మాణ పనులు నిలిచి పోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

పత్తిపంటపై అవగాహన



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని చిట్యాల గ్రామ శివారులో గ్రామానికి చెందిన జక్కుల రాజిరెడ్డికి సంబంధించిన వ్యవసాయ భూమిలో మంగళవారం రాసిసీడ్స్ నూతన పత్తి రకంపై ప్రతినిధులు రైతులకు అవగాహన కల్పించారు. సంతోష్‌రెడ్డి అనే రైతును సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు వెంకటరమణారెడ్డి, రాజేశ్, రైతులు పాల్గొన్నారు.

నేలకొరిగిన వరి



లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని భవానిపేట గ్రామ శివారులో మంగళవారం ఈదురు గాలులతో కూడిన వర్షం కురియడంతో వరి పంటలు నేలకొరిగాయి. పదిహేను రోజుల్లో కోతకు వచ్చిన వరి పంటలు ఈదురు గాలులకు నేలకొరగడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



బీబీపేట : ఇంటి చుట్టు పక్కల పరిసరాలన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేక అధికారి సతీష్ యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని మాందాపూర్‌లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ, పాఠశాలను సందర్శించారు. ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్, ఎంపీవో కృష్ణ తదితరులు ఉన్నారు.

సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి



బాన్సువాడలో వలంటీర్‌ను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల స్వామి

జిల్లావ్యాప్తంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వలంటీర్లు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని వక్తలు పేర్కొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



సాత్‌క్యాంపస్‌లో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటుతున్న వలంటీర్లు



డెయిరీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకుల ర్యాలీ



మర్కల్‌లో..



మాచారెడ్డిలో మొక్కలు నాటుతూ..

ఏఎంసీ ప్రతినిధులకు సన్మానం



రాజంపేట : మండలంలోని ఆర్గొండలో రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నూతనంగా ఎన్నికైన సదాశివనగర్ ఏఎంసీ చైర్మన్ సంగ్యా నాయక్, వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి,డైరెక్టర్లు పెద్ద బాల్‌రాజ్, సాయగౌడ్‌ను రాజంపేట మండల కాంగ్రెస్ కమిటీ తరపున సన్మానించారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సంగ్యానాయక్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



పిట్లం(జుక్కల్) : పిట్లంకు చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎనుగండ్ల బాల్ రెడ్డి కుటుంబాన్ని మంగళవారం జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్ పరామర్శించారు. పార్టీ నాయకులు మండల కేంద్రంలో పోస్ట్ ఆఫీస్‌కు శాశ్వత భవనం లేదన్నారు. ఈద్గాకు ప్రహరీ నిర్మించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు.

పారిశుధ్య పనులు పూర్తి



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డిలో పలు హాస్టల్స్‌ను ఆర్డీవో మన్నె ప్రభాకర్ మంగళవారం పరిశీలించారు. పట్టణంలోని బీసీ, ఎస్సీ బాలికల వసతి గృహాలను ఆయన పరిశీలించారు. ఎస్సీ బాలికల వసతి గృహంలో వర్షం నీరు నిలిచి ఇబ్బందులు ఎదురవడంతో జేసీబీ సాయంతో పనులు చేయించారు. అనంతరం బీసీ బాలికల వసతి గృహాన్ని పరిశీలించారు. విద్యార్థులకునీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. మున్సిపల్ కమీషనర్ శ్రీహరి రాజు, వార్డెన్ శారద తదితరులున్నారు.

సర్వీస్ రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు



రామారెడ్డి : రామారెడ్డి గ్రామంలోని గంగమ్మ వాగు సర్వీస్ రోడ్డు వెంట రాకపోలకు ఇబ్బందికరంగా మారడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక ఎస్సై నరేశ్ సహకారంతో మంగళవారం మొరంతో సర్వీస్ రోడ్డును బైకులకు కార్లకు ఆటోల ప్రయాణాలకు ఆటంకాలు కాకుండా వెడల్పు చేశారు. ఎస్సై నరేష్ జిల్లా కాంగ్రెస్ నాయకులు , శేఖర్, రవి ఉన్నారు.

చేపల పెంపకంపై అవగాహన



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఎస్సీ,బీసీ లబ్ధిదారులకు చేపల పెంపకంపై మంగళవారం డీపీఎం రమేశ్ అవగాహన కల్పించారు. ఎస్సీ కులస్తులకు చేపల పెంపాలనుకుంటే ప్రభుత్వం రూ. 4.50 లక్షల బ్యాంకు రుణం మంజూరు చేస్తే 61 శాతం సబ్సిడీ లభిస్తుందన్నారు. బీసీ కులస్తులకు రూ. 4. 50 లక్షలకు గాను 35 శాతం సబ్సిడీ వస్తుందన్నారు.కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం శిరీష, బ్యాంక్ మేనేజర్ గోపాల్ ఉన్నారు.

పోస్టర్ మేళాలో విద్యార్థిని ప్రతిభ



పిట్లం(జుక్కల్): కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎయిడ్స్‌పై అవగాహన కోసం పోస్టర్ మేళా పోటీలు నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లాలోని 70 ప్రభుత్వ పాఠశాలు, 14 ప్రైవేట్ స్కూళ్లు 84 పాఠశాలల విద్యార్థులున్నారు. పిట్లం బ్లూ బెల్స్ పాఠశాల విద్యార్థిని అమృత ఫస్ట్ ప్రైజ్. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల భిక్కనూర్ విద్యార్థిని హారిక సెకండ్ ప్రైజ్ సాధించారు. బ్లుబెల్స్ స్కూల్ విద్యార్థిని అమృతకు పాఠశాల నిర్వాహకులు సంజీవ్‌రెడ్డి అభినందించారు.

హైదరాబాద్ తరలిన రేషన్ డీలర్లు



ఎల్లారెడ్డి నుంచి హైదరాబాద్ వెళ్తున్న డీలర్లు

తమ సమస్యలు పరిష్కరించాలని పేర్కొంటూ రేషన్ డీలర్లు జిల్లావ్యాప్తంగా చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించారు. రేషన్ డీలర్లు ప్రత్యేక వాహనాల్లో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. – సాక్షి నెట్‌వర్క్



లింగంపేటలో..



మద్నూర్‌లో..



దోమకొండలో..



భిక్కనూరులో..

జాతీయ క్రీడలకు రెడ్డిపేట విద్యార్థులు



రామారెడ్డి : ఈనెల 28 నుంచి అక్టోబర్ 4 వరకు జరిగే జాతీయస్థాయి టెన్నికాయిట్ టోర్నీకి ఎంపికైన రెడ్డిపేట ఉన్నత పాఠశాల క్రీడాకారులు జీ బిందు, ఎల్ వైష్ణవి మంగళవారం జమ్మూ కాశ్మీర్ బయలుదేరి వెళ్లారు. జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులకు ప్రయాణ ఖర్చులు రెడ్డిపేట్ విలేజ్ డెవలప్మెంట్ కమిటీ రూ. 10 వేల సాయం చేసిందన్నారు. క్రీడాకారులను సన్మానించామన్నారు. పీడీ సాయి మౌర్య పాల్గొన్నారు.

హైదరాబాద్ వెళ్లిన ఉద్యోగుల జేఏసీ జిల్లా నాయకులు



కామారెడ్డి అర్బన్ : ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య కళావేదికలో నిర్వహించిన రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ విస్తృతస్థాయి సమావేశానికి జిల్లా జేఏసీ చైర్మన్, టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్లారు. టీజీవో జిల్లా అధ్యక్షుడు దేవేందర్, కార్యదర్శి సాయి రెడ్డి, టీఎస్‌జీఓస్ రాష్ట్ర కార్యదర్శి ఎం.నాగరాజు తదితరులున్నారు.

రోడ్డుకు మరమ్మతులు



సాక్షి ఎఫెక్ట్..

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని ఉత్తునూర్ శివారులో ప్రధాన రహదారిపై బీటీ రోడ్డు వర్షాల కారణంగా కోతకు గురై ప్రమాదకరంగా మారిందని 'కూలిన రోడ్డుతో పొంచి ఉన్న ప్రమాదం' అనే శీర్షికన మంగళవారం కథనం ప్రచురితం కాగా ఎంపీడీవో సంతోష్‌కుమార్ స్పందించారు. జీపీ కారదర్శిని ఆదేశించారు. పంచాయితీ సిబ్బందితో రోడ్డు పక్కన ప్రమాదకరంగా మారిన గుంతను మొరంతో పూడ్చి వేశారు. దీంతో వాహన చోదకులు ఊపిరి పీల్చుకున్నారు. 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం హైదరాబాద్ లోఉన్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌ను కలిశారు. మండలంలో ఉన్న సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలపై ఎమ్మెల్యే మదన్మోహన్ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు.

పరీక్షల తర్వాతే నీటి సరఫరా



బాన్సువాడ : గ్రామాల్లో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ముందుగా నీటి పరీక్షలు చేసిన తర్వాతే సరఫరా చేయాలని మిషన్ భగీరథ డీఈ వెంకటేశ్వర గౌడ్ అన్నారు. బాన్సువాడ మిషన్ భగీరథ డివిజన్ కార్యాలయంలో గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. పైప్‌లైను లీకేజీలు ఉంటే జీపీ కార్యదర్శిలకు సూచించాలని అన్నారు. మిషన్ భగీరథ ఏఈ శ్రీకాంత్, ల్యాబ్ టెక్నీషియన్లు రమేష్, శ్రీనివాస్, ఫిల్ అసిస్టెంట్ సత్రం తదితరులు ఉన్నారు.

గంగపుత్ర సంఘం కార్యవర్గం ఎన్నిక



బాన్సువాడ : బాన్సువాడ పట్టణ గంగపుత్ర సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గిర్మి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఓట్లంగారి లక్ష్మణ్, సభ్యులుగా బాల్‌రాజ్, సాయిలు, నగేష్, కాశీరం, సంగయ్య, బాలయ్య, నాగయ్యలను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిని సన్మానించారు.

108లో మహిళ ప్రసవం



భిక్కనూరు : మండలంలోని భాగిర్తిపల్లి గ్రామానికి చెందిన మహిళకు 108లో మంగళవారం ప్రసవం జరిగింది. భాగిర్తిపల్లి గ్రామానికి చెందిన కళ్యాణి ప్రసవం కోసం భిక్కనూరు ప్రభుత్వాస్పత్రికి వచ్చారు. వైద్యురాలు దివ్య ఆమెను పరీక్షించి జ్వరంతో బాధపడుతుందని, రక్తకణాలు తక్కువగా ఉన్నాయని గుర్తించారు. మెరుగైన చికిత్స కోసం కామారెడ్డి ఆస్పత్రికి సిఫార్సు చేస్తూ దోమకొండ నుంచి 108ను వైద్యురాలు ర్పించి అందులో కామారెడ్డికి పంపించారు. మార్గమధ్యలో కళ్యాణికి నొప్పులు తీవ్రమవడంతో అంబులెన్స్ సిబ్బంది అందులోనే ప్రసవం చేశారు. ఆమె మగ బిడ్డకు జన్మనిచ్చింది. తదుపరి తల్లీబిడ్డను సంరక్షణ కోసం కామారెడ్డి ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఈఎంటీ శ్రీనివాస్, పైలట్ బాల్‌నర్సింకు కల్యాణి కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని కృష్ణాజీవాడిలో మంగళవారం కాంగ్రెస్‌పార్టీ నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన సీరడిస్వామికి రూ. 60 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, మేకల రాజు తదితరులున్నారు.

సంఘాలు బలోపేతం కావాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : గ్రామాల్లో అర్హులైన సంఘాలకు రుణాలు ఇప్పించి, ఆ సంఘాలు మరింత బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఐకేపీ ఏపీఎం రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో మంగళవారం మండల సమాఖ్య అధ్యక్షురాలు యశోదబాయి అధ్యక్షతన 256వ మండల సమాఖ్య సమావేశాన్ని నిర్వహించారు.

వీడీసీకి స్థలమిచ్చేందుకు అంగీకారం

భిక్కనూరు : గ్రామాభివృద్ధికి సంబంధించిన స్థలం పది గుంటలను తిరిగి అప్పగించేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తి ముందుకొచ్చిన సంఘటన భిక్కనూరు మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. గ్రామాభివృద్ధి కమిటీకి చెందిన పది గుంటల భూమి అన్యాక్రాంతం అయ్యిందని అఖిల పక్ష నేతలు గ్రామస్తులు నెలరోజులుగా ఆందోళన చేస్తున్న విషయం విదితమే..ఈరోజు అఖిలపక్షం పిలుపు మేరకు సదరు వ్యక్తిని జీపీ ఎదురుగా చమన్ దగ్గర మాట్లాడగా అతడితో మొదట వాగ్వాదం జరిగింది. చివరకు వీడీసీ 10గుంటల స్థలం ఇచ్చేందుకు సదరు వ్యక్తి అంగీకరించాడు. ఈనెల 28న వీడీసీకి స్థలం ఇచ్చేందుకు లిఖితపూర్వకంగా సదరు వ్యక్తి రాసిచ్చాడు.



ప్రతిని చూపుతున్న అఖిలపక్షం నాయకులు

తిమ్మోజీవాడి సందర్శన



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని తిమ్మోజీవాడి గ్రామాన్ని మంగళవారం జెడ్పీ సీఈవో చందర్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలతో పాటు, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. ఎంపీడీవో సంతోష్‌కుమార్, ఎంపీవో సురేందర్ రెడ్డి, ఏపీవో మధు తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు పాటించాలి



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : వరిలో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని మోడెగాం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. సీజనల్‌గా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ప్రజాపతి, ఏఈవోలు పాల్గొన్నారు.

కిసాన్ సంఘ్ గ్రామ కార్యవర్గాల ఎన్నిక



వజ్జపల్లిలో ఎన్నికైన కిసాన్ సంఘ్ కార్యవర్గం



రామారెడ్డిలో..

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని వజ్జపల్లి గ్రామంలో మంగళవారం కిసాన్ సంఘ్ గ్రామ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సోమిరి ప్రభాకర్ రావు, ఉపాధ్యక్షుడిగా గాంధారి మల్లయ్య, మండల కమిటి సభ్యుడిగా కాకినాడ ప్రభాకర్ రావులను ఎన్నుకున్నట్లు మండలాధ్యక్షుడు కొప్పుల నర్సారెడ్డి, జిల్లా బాధ్యులు ఏనుగు లక్ష్మారెడ్డి తెలిపారు.

రామారెడ్డి : భారతీయ కిసాన్ సంగ్ గ్రామ కమిటీని పోసానిపేటలో మంగళవారం జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా జి.కిష్టారెడ్డి, కార్యదర్శి సీహెచ్ తిరుపతి, ఉపాధ్యక్షులు పోతుల చిన్న గంగారెడ్డిని ఎన్నుకున్నారు.

సంక్షిప్తం

రేపటి నుంచి మండల స్థాయి క్రీడలు

గాంధారి(ఎల్లారెడ్డి) : మండల పరిధిలోని పేట్‌సంగెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఈనెల 26 నుంచి 28 వరకు మండల స్థాయి అంతర పాఠశాలల క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు పీఈటీ లక్ష్మణ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖోలో అండర్ 14–17 బాల, బాలికలకు క్రీడాపోటీలు నిర్వహిస్తామని తెలిపారు.

పారిశుధ్య పనులపై దృష్టి సారించాలి



నిజాంసాగర్(జుక్కల్) : పరిసరాల పరిశుభ్రతతో పాటు సంపూర్ణ పారిశుధ్య పనులపై దృష్టి సారించాలని ఎంపీ డీవో గంగాధర్ అన్నారు. మంగళవారం మహమ్మద్ నగర్ మండలంలోని గున్కుల్ జీపీలో పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు.కార్యదర్శి అంజయ్య తదితరులు ఉన్నారు.

వైద్య సేవలకు అంకితం

కామారెడ్డి టౌన్: ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడానికి ప్రైవేట్ వైద్యులు అంకిత భావంతో పని చేస్తున్నామని కామారెడ్డి ఐఎంఏ అధ్యక్షుడు రమణ, ప్రధాన కార్యదర్శి అరవింద్ గౌడ్‌లు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో జరిగిన ఘటనలో వైద్యుల తప్పిదం లేదన్నారు. కార్యక్రమంలో వైద్యులు వెంకటేశ్వర్‌గౌడ్, నవీన్, రమేష్‌బాబు ఉన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



భిక్కనూరు : మహిళలు ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని ఐకేపీ ఐబీ డీపీఎం సుధాకర్ అన్నారు. మంగళవారం భిక్కనూరు మండల మహిళ సమాఖ్య 18వ వార్షికోత్సవ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి మహిళ తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, సీసీలు సీఏలు.మండల సమాఖ్య ప్రతినిధులు 55 గ్రామసంఘాల ప్రతినిదులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు వీడ్కోలు



మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఇటీవల బదిలీలు జరిగిన ఉపాధ్యాయులకు మంగళవారం వీడ్కో లు కార్యక్రమం నిర్వహించారు. టీచర్ మారుతి, రాజ శ్రీ, శోభారాణి, రాజేందర్, నాగేశ్వర్‌రావులను తోటి టీచర్లు సన్మానించారు. హెచ్ఎం రాజేందర్, నోడ ల్ అధికారి మల్లేశం, పీఆర్టీయూ నాయకులు శివరాం, భీమ్, మారోతి తదితరులున్నారు.

జీపీ సిబ్బందికి వైద్య పరీక్షలు

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో జీపీ సిబ్బందికి మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. జీపీ సిబ్బందికి గ్రామంలోని సబ్‌సెంటర్‌లో ఆరోగ్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. కార్యక్రమంలో ఎంపీవో ప్రకాష్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.